## సంఘాన్ని ఎవరు నడిపించాలనుటలో పౌలు హద్దులేర్పరిచాడా?

**Key Term**
**τις**
**= whoever, anyone**

అవును, ఏర్పరిచాడు! సంఘ నాయకులను గూర్చిన ప్రత్యేక అర్హతలను పౌలు తెలియచేసాడు. అతడు ఎపిస్కోపోస్ (విచారణకర్తలు), డీకన్స్ (డీకన్లు), ప్రెస్బిటోర్స్ (పెద్దలు) గూర్చి వివరించాడు. అట్టి బాధ్యత అందరికి వర్తించదు. ఇది నైతికత్వంలో ఉన్నతస్థాయి. ఇట్టి అర్హతలను గూర్చి 1తిమోతి 3:1-7 వచనాలను పరిశీలించండి:

"ఎవడైనను అధ్యక్ష పదవిని ఆశించినయెడల అట్టివాడు దొడ్డపనిని ఆపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది. అధ్యక్షుడగువాడు నిందారహితుడును, ఏకపత్ని పురుషుడును, మితానుభవుడును, స్వస్థబుద్ధిగలవాడును, మర్యాధస్థుడును, అతిథిప్రియుడును, బోధింపతగినవాడునైయుండి, మద్యపానియు, కొట్టువాడునుకాక, సాత్వీకుడును, జగడమాడనివాడును, ధనాపేక్షలేనివాడునై, సంపూర్ణ మాన్యతకలిగి తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు, తన ఇంటివారిని బాగుగా ఏలువాడునై యుండవలెను. ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును? అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షావిధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై వుండకూడదు. మరియు అతడు నిందపాలై అపవాది ఉరిలో పడకుండునట్లు సంఘమునకు వెలుపటివారిచేత మంచి సాక్ష్యము పొందినవాడైయుండవలెను"

## టిస్ = ఎవరైనా, ఎవడైనా (నపుంసక పదము)

**కేవలం రెండు సర్వనామాలు - టిస్ మరియు టిస్.**

ఈ ఏడు వచనాలలో పౌలు నాయకులను గూర్చి మాట్లాడుతూ రెండు సర్వనామాలు వాడాడు. అవి రెండు కూడా నపుంసక పదానికి సంబంధించినవి. (3:1 టిస్=ఎవడైనను మరియు 3:5 టిస్=ఎవరైనా). పౌలు ఈ టిస్ అనే పదాన్ని వాడి నాయకత్వములో స్త్రీ పురుషుల కిద్దరికి ద్వారం తెరిచాడు. పౌలు ఈ వాక్యభాగములో నాయకత్వాన్ని కేవలం పురుషులకు మాత్రమే ఆపాదించుట లేదు. ఒకవేళ పౌలు ఎనర్ (పురుషుడు) అనే పదాన్ని వుపయోగించి వుంటే అది కేవలం నాయకత్వములో పురుషునికి మాత్రమే వర్తించివుండేది, కాని అతడు (ఎవడైనను ఎవరైనను) అనే పదాన్ని వాడడం జరిగింది. చెప్పబడిన ప్రతి సర్వనామము (ఇంగ్లీష్‌లో 12) నపుంసకపదమైన టిస్

వద్దకే నడిపిస్తుంది. ఆంగ్లభాషలో నపుంసక పదములేదు గనుక ఒకవేళ దానిని వుపయోగించే ప్రతి సందర్భములో ఆమె/అతడు అని వ్రాయవలసి వుంటుంది. అలా ప్రతిసారి వ్రాస్తే అదెంగో చికాకును కలిగించేదిగా వుంటుంది. కాబట్టి చాలావరకు అన్ని తర్జుమాలలో అతడు, అతనికి, అతనియొక్క అనే సులభశైలిలో పదజాలమును వుపయోగించుట జరిగింది. తర్జుమా లోపము వలన భక్తిగల మరియు ఈవులున్న స్త్రీ పురుషులకు నాయకత్వముకైన పౌలు తెరిచిన ద్వారము కనుమరుగైంది. స్త్రీ పురుషులిద్దరు కూడా బయట నిలబడినవారుగా వున్నారు.

**నమ్మకమైన = "ఏకపత్ని పురుషుడు"**

వాస్తవముగా ఇక్కడ చెప్పబడుతున్న "పురుషుడు తన భార్యపట్ల నమ్మకస్థుడుగా" లేక "ఏకపత్నీ పురుషుడుగా" వాక్యభాగమేదనగా ... "మయాస్ నెయికోస్ ఆంద్ర" అనేదై వున్నది. పురుషుడు వ్యభిచారము నిసేధించి పరిశుద్ధతకు కలిగి జీవించు సందర్భాన్ని పౌలు ఏకపత్నీ పురుషుడు అంటున్నాడు. ఎఫెసీ సాంప్రదాయములో పురుసులకు అనేక అనైతిక సౌకర్యాలు వుండేవి. అట్టి సౌకర్యాలు స్రీలకుండేవి కావు. కాబట్టి నమ్మకత్వమనేది మిక్కిలి అవసరము. నాయకత్వములో పవిత్రత మరియు నమ్మకత్వము అనునవి చాలా ప్రాముఖ్యమైన గుణలక్షణాలుగా ఎంచబడు చున్నవి. వివాహము పిల్లలు అనేది అర్హతను సూచించేవి కావు ఎందుకంటే యేసుక్రీస్తు మరియు పౌలు కుటుంబాలు లేనివారుగా వున్నారు.మరి ముఖ్యముగా లైంగిక ప్రవర్తనయందు పవిత్రత, నమ్మకత్వము అనేవి ప్రాథమిక అర్హతలుగా వున్నాయి. అశ్లీనతను వీక్షించే వారి హృదయములో పాపము వుంటుంది గనుక వారు స్త్రీలైనా పురుషులైనా దేవునిద్వారా నాయకులుగా వుండుటకు అనర్హులవుతారు.

**ముగింపు**

అర్హులైన విశ్వాసులు సంఘములో నాయకులుగా వుండుటకు పౌలు ఉద్దేశపూర్వకముగానే నపుంసార్థముతో వచ్చే ఈ టిస్ అనే పదాన్ని వాడాడు. విస్తారమైన దేవుని పొలములో పనిచేయుటకు ఏదో కొద్దిమందిగా కాక బహు ఎక్కువమంది నమ్మకమైన పనివారు వుండాలని వుద్దేశించాడు. యేసు పనివారి కొరకు ప్రార్థించమని చెప్పాడు. పౌలు అందుకు ద్వారాన్ని తెరిచాడు.

### ★నాయకత్వమును గూర్చిన మరింత సమాచారము

పౌలు 1తిమోతి 3:8-13లో స్త్రీ పురుసులిద్దరిని అర్హులైన పెద్దలుగా సంబోధించాడు. తర్వాత సంఘ పెద్దలను గూర్చి తీతుకు వ్రాసిన పత్రికలో మాట్లాడుతూ 'టిస్' అనే ఒకే పదాన్ని మరలా వుపయో గించాడు. అతడు వాడిన సర్వనామములన్నియు నపుంసకార్థాన్ని సూచించే 'టిస్' అనే పదముతోనే వాడబడ్డాయి.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?